


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


స్థానిక ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలి!




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్    సంపుటి -14    సంచిక - 258    పేజీలు - 08    వెల - 05/-    ఆదివారం 13-09-2026


## పౌల్ట్రీ రైతుల సంక్షేమానికి పెద్దపీట

● రూ.657 కోట్ల ప్యాకేజీతో రంగం బలోపేతం.. పాలసీని వేగంగా అమలు చేస్తాం ● ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లు ● ఆధునిక పౌల్ట్రీ ఫారాలకు భారీ ప్రోత్సాహకాలు ● మొక్కజొన్న ధరల నియంత్రణకు ప్రత్యామ్నాయాలపై దృష్టి ● పౌల్ట్రీ అసోసియేషన్ సభ్యులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, సెప్టెంబర్ 12: రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని మరింత బలోపేతం చేసి, పౌల్ట్రీ రైతులకు అండగా నిలిచేందుకు ఏపీ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ పాలసీ 2026--29కు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పాలసీకి ఆమోదం తెలిపిన సందర్భంగా పౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం విజయవాడలోని కార్యాలయంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలసీని త్వరితగతిన అమల్లోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పౌల్ట్రీ రంగానికి నూతన ఊతం అందించడంతో పాటు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం,

మిగతాది 2లో

### అమరావతి క్వాంటం బయో వ్యాలీకి జాతీయ

# గుర్తింపునివ్వాలి

-రూ.249 కోట్లతో 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను ప్రారంభించిన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబు

● జనవరి 1 నుంచి హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్

● డబులింజన్ ప్రభుత్వంతో వైద్యారోగ్య రంగానికి కొత్త ఊపు ● వైద్యారోగ్య శాఖలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



విజయవాడ, సెప్టెంబర్ 12: వైద్యారోగ్య రంగంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంజీవని అమలు చేయనున్నామని, వైద్యరంగంలో ఇది గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని చెప్పారు. జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని తెలిపారు. అమరావతిలో ఏర్పాటు చేయబోతున్న క్వాంటం బయో వ్యాలీని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కేంద్రాన్ని సీఎం చంద్రబాబు కోరారు. శనివారం వైద్యారోగ్య శాఖకు చెందిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు.

*ఈ మేరకు విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటీలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్రబాబు సందర్శించి.. కొత్తగా నిర్మించిన బ్లాక్, ల్యాబరేటరీని ప్రారంభించారు.*

అనంతరం అంబేద్కర్ కళా వేదికలో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ గా లాంఛ్ చేశారు. ఈ ప్రాజెక్టులతో రాష్ట్రంలో 500 క్రిటికల్ కేర్ బెడ్లు అందుబాటులోకి వచ్చాయి. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపాయాలతో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి కీలక వైద్య విభాగాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం మరింత చేరువ కానుంది. అత్యాధునిక వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులను తగ్గించేలా ఈ సదుపాయాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. లిడబులింజన్ సర్కారుతో అభివృద్ధిలి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. దేశంలో మెడికల్ సీట్లను 51 వేల నుంచి రెండింతలకుపైగా పెంచారని తెలిపారు. కోవిడ్ సమయంలో

మిగతా 2లో

## బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

● తెలంగాణ భవన్‌లో 'నమూనా అసెంబ్లీ' నిర్వహించిన బీఆర్ఎస్ ● సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు ● మాజీ మంత్రి కొండా సురేఖ తొలగింపుపై తలసాని సెటైర్లు ● 100 రోజుల హామీల అమలుపైనా చురకలు అంటించిన బీఆర్ఎస్



కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధించింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

మిగతాది 2లో




# ఆదిలాబాద్

## విమానాశ్రయానికి రక్షణశాఖ సమ్మతి

● రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన కిషన్ రెడ్డి ● ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు రక్షణశాఖ సమ్మతి తెలిపిందని వెల్లడి ● డీపీఆర్, మాస్టర్ ప్లాన్ ప్రక్రియ త్వరగా ముగించాలని నిర్ణయించామన్న కేంద్ర మంత్రి

ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరో ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చించారు.

### ధరణి పేరుతో లక్షల ఎకరాల

# అక్రమాలు!

బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు

- ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు
- దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు
- బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు
- పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22-ఏ నిషేధిత

మిగతాది 2లో

## శ్రీరాముడికి పవన్ ప్రత్యేక పూజలు

- త్రిప్రయార్ ఆలయంలో దీపారాధన సేవలో పాల్గొన్న పవన్
- మీనుట్టు, వేది వజిపాడు కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం
- సంధ్యాకాల అర్చనలను నిర్వహించిన పవన్



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేరళంలోని అత్యంత పురాతన, సుప్రసిద్ధ శ్రీరామ క్షేత్రమైన త్రిప్రయార్ శ్రీ రామస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం ఆయుర్వేద చికిత్స నిమిత్తం కేరళంలో ఉన్న ఆయన... ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిగతాది 2లో

### కూటమి ప్రభుత్వంపై

# కాకాణి ఫైర్

● కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీ రాజకీయాలకు పాల్పడుతోందన్న కాకాణి ● చుక్కల భూముల సమస్యలను పరిష్కరించడంలో చంద్రబాబు విఫలమయ్యారని విమర్శ ● జగన్ తెచ్చిన సంస్కరణలతో ఎంతో మంది రైతులకు మేలు జరిగిందని వ్యాఖ్య




కూటమి ప్రభుత్వంపై వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మరోసారి ఆరోపణలు చేశారు. ఏపీ సర్కార్ 'క్రెడిట్ చోరీ' రాజకీయాలకు పాల్పడుతోందని... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ ప్రజలకు చేసిన మంచి పనులను, సాధించిన విజయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వినాయక మండపాలకు

# ఉచిత విద్యుత్

● గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి

● మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన

● నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం




వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు

# ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు

అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22-ఏ నిషేధిత భూములపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే ఉంచుకుని భూ అక్రమాలకు పాల్పడ్డారని పొంగులేటి విమర్శించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాల భూమిని తమ సొంత ఆస్తిగా భావించి గత ప్రభుత్వం పాలన సాగించిందని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాలా తీసిన ఒక విదేశీ కంపెనీకి



అప్పగించారని, పోర్టల్‌పై ఉన్న నియంత్రణను దుర్వినియోగం చేస్తూ అర్ధరాత్రి వేళల్లో రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. పోర్టల్‌లోని సాంకేతిక లోపాల వల్ల లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, వారి బంధువులు మాత్రమే లబ్ధి పొందారని, సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. శాసనసభ సాక్షిగా తమ అక్రమాలు బయటపడుతుండటంతోనే గత పాలకులు చర్చ నుంచి పారిపోతున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు. భూ పరిపాలన, ధరణి పోర్టల్ అంశాలపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

# పౌల్ట్రీ రైతుల సంక్షేమానికి పెద్దపీట

ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం,




పెట్టుబడులను ఆకర్షించడం, ఉత్పాదకతను పెంచడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా పాలసీని రూపొందించినట్లు తెలిపారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.657 కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించిందని వివరించారు. ఇందులో ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన ప్రోత్సాహకాల కోసం రూ.209 కోట్లు, ఇండస్ట్రియల్ పాలసీ కింద రూ.152.18 కోట్లు, పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేయనున్న కార్యక్రమాలకు రూ.296 కోట్లు కేటాయించనున్నారు. కోళ్ల ఫారాలు, హేచరీల మౌలిక వసతుల అభివృద్ధికి తీసుకునే రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ కల్పించనున్నామని, ఇందుకోసం మూడేళ్ల కాలానికి రూ.72 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. పౌల్ట్రీ రైతుల విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు లో-టెన్షన్ కోళ్ల ఫారాలకు యూనిట్‌కు రూ.3.75, ఫీడ్ మిక్సింగ్ యూనిట్లకు యూనిట్‌కు రూ.4.75 చొప్పున టారిఫ్‌ను క్రమబద్ధీకరించినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్డ్ (జుజ) పౌల్ట్రీ షెడ్లకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై 25 శాతం వరకు, గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు క్యాపిటల్ సబ్సిడీ అందించనున్నాం. ఇప్పటికే ఉన్న పౌల్ట్రీ షెడ్లను ఆధునీకరించేందుకు కూడా 25 శాతం వరకు, గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు సబ్సిడీ అందించేలా ప్రతిపాదించాం. అర్హత కలిగిన జుజ పౌల్ట్రీ ఫారాలకు టర్మ్ లోన్లపై వడ్డీ సబ్సిడీతో పాటు విద్యుత్ చార్జీలపై యూనిట్‌కు రూ.2 వరకు, సంవత్సరానికి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు, మూడు సంవత్సరాల పాటు విద్యుత్ టారిఫ్ సబ్సిడీ అందించనున్నాం. అలాగే నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (చీఎవీ) కింద అర్హత కలిగిన ప్రాజెక్టులకు 50 శాతం వరకు క్యాపిటల్ సబ్సిడీ, గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు అందించే అవకాశం కల్పించాం అని మంత్రి తెలిపారు.

గ్రామీణ మహిళలకు ఉపాధి, అదనపు ఆదాయం కల్పించేందుకు బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాజు=్రా, ఉ=ఉూల ఆధ్వర్యంలో మహిళలకు 30--45 రోజుల శిక్షణ, వ్యాక్సినేషన్, డే-ఓల్డ్ చిక్స్ సరఫరా వంటి సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. పౌల్ట్రీ ఉత్పత్తులకు విలువ జోడించి మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు ్ౖరూ విధానంలో ఎగ్, చికెన్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తామని, ముఖ్యంగా చిత్తూరు, విజయవాడ, విశాఖపట్నం నగరాలను కేంద్రాలుగా చేసుకుని చికెన్ ప్రాసెసింగ్ ప్లాంట్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పౌల్ట్రీ షెడ్ల నిర్మాణానికి గతంలో ఉన్న డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ చార్జీల నుంచి పూర్తి మినహాయింపు కల్పించి, మున్సిపాలిటీలు, అర్బన్ అథారిటీల పరిధిలో గ్రామ పంచాయతీలకు సమానమైన తక్కువ ఫీజులతో అనుమతులు పొందేలా చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుతం పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మొక్కజొన్న ధరల పెరుగుదల కూడా ఒకటని పేర్కొన్న మంత్రి, ఫీడ్ వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నూక బియ్యాన్ని పౌల్ట్రీ ఫారాలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పౌల్ట్రీ రైతులు, పరిశ్రమ ప్రతినిధులు, సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్ర పౌల్ట్రీ రంగాన్ని దేశంలోనే మరింత అభివృద్ధి చెందిన రంగంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు

# అమరావతి క్వాంటం బయో వ్యాలీకి జాతీయ గుర్తింపునివ్వాలి

వేల నుంచి రెండింతలకుపైగా పెంచారని తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానికి, ప్రధాని నరేంద్ర మోదీకి



దక్కుతుందని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు మందులు అందుతున్నాయని చెప్పారు. అభా కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఫార్మా రంగానికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా ఉందని, మెడ్‌టెక్ పార్కు ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. వంటశాలను ఫార్మసీగా... ఆహారాన్నే ఔషధంగా భావించాలని సూచించారు. ఈ మేరకు ఆరోగ్య పద్ధతులను మార్చుకోవాలని చెప్పారు. యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటి వాటిని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని, యోగాభ్యాసంతో ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయని అన్నారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే సాంకేతికతను అందిపుచ్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి నిధులు కేటాయిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. జేపీ నడ్డా నాయకత్వంలో దేశంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందన్న నమ్మకం ఉందన్నారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కూడిన డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వల్లే ఇటువంటి అభివృద్ధి సాధ్యమవుతోందని చెప్పారు. వైద్యారోగ్య రంగంతో పాటు అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటిని అందిస్తున్నామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని చెప్పారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తీసుకువచ్చామని గుర్తుచేశారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలుపుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సహకరించి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'హెల్తీ--వెల్తీ--హ్యాపీ ఆంధ్రప్రదేశ్' దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### సాంకేతికతతో సత్వర ప్రగతి

సంప్రదాయ ఆరోగ్య విధానాలను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటే వైద్యారోగ్య రంగంలో మరింత మెరుగైన సేవలు అందించగలమన్నారు. సాంకేతికతను అన్ని రంగాల్లో విస్తృతంగా వినియోగిస్తే రాబోయే పదేళ్లలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అమరావతిని భవిష్యత్ సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అమరావతిలో క్వాంటం బయో వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని, దీనికి జాతీయ గుర్తింపు ఇవ్వాలని కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలోనే ప్రారంభం కానుందని తెలిపారు. అమరావతి గురించి లద్దాఖ్‌లోనూ చర్చించుకునే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాల్లో అమరావతికి గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించి చర్చించుకునే రోజు వస్తుందని చెప్పారు. ఏఐ రంగంలో నిపుణులను తీర్చిదిద్దేందుకు యువతకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ప్రజా ప్రతినిధులు కేశినేని శివనాథ్, బోండా ఉమ, సోము వీర్రాజు సహా వైద్యారోగ్య శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### చప్పట్లు... కేరింతలతో మార్మోగిన అంబేద్కర్ కళా వేదిక

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో సీఎం వేదికపైకి రాగానే వైద్య విద్యార్థులు, సభికులు పెద్దఎత్తున హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ప్రసంగం సందర్భంగా అడుగడుగునా చప్పట్లతో కళావేదిక మార్మోగింది. దీంతో సీఎం చంద్రబాబు కూడా అంతే ఉత్సాహంతో స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమరావతి, సంజీవని ప్రాజెక్టు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి సీఎం చంద్రబాబు ప్రస్తావించిన ప్రతి సందర్భంలోనూ కళా వేదికలో పెద్ద ఎత్తున చప్పట్లతో సభికులు హర్షధ్వానాలు తెలిపారు. సభ ముగిసిన తర్వాత సభికుల ఆనందోత్సాహాల్లో పాలుపంచుకుంటూ.. వేదిక మీద నుంచే కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి సీఎం చంద్రబాబు సెల్ఫీ తీసుకున్నారు.

## ఆదిలాబాద్ విమానాశ్రయానికి రక్షణశాఖ సమ్మతి

ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ (జీఖూ) అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్టు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు. గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ౙూఖీ) వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ

ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు స్పీకర్‌గా వ్యవహరించగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్రను పోషించి రేవంత్ రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "కొండా సురేఖ కుమార్తె నా గురించి మాట్లాడినందుకే ఢిల్లీకి వెళ్లి, మూడు రోజులు ఉండి, ఆమెను (సురేఖను) అణచివేసి వచ్చాను. బీసీ బిడ్డనైన నేను సీఎం అయ్యాక, ఆమెను కేబినెట్ నుంచి తీసేయక ఏం చేయగలను?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని చురకలంటించారు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం కానీ, ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా" అంటూ ఎద్దేవా చేశారు. తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల ప్రవర్తన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై చర్చకు పట్టుబట్టినందుకు గాను, సెప్టెంబర్ 9న కేటీఆర్ తో సహా 22 మంది ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌కు నిరసనగానే బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ వేదికపై, ప్రభుత్వం చర్చకు అనుమతించని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్



చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వంపై కాకాణి ఫైర్

పేద ప్రజలకు పంపిణీ చేసిన భూములపై వారికి సర్వహక్కులు కల్పించే దిశగా జగన్ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కాకాణి ప్రశంసించారు. అన్ని సామాజికవర్గాలకు న్యాయం చేస్తూ పేదవాడికి భూ యాజమాన్య హక్కులు కల్పించడం కోసం 13 మంది ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక కమిటీని కూడా జగన్ ఏర్పాటు చేశారని అన్నారు. దశాబ్దాలుగా నలుగుతున్న 'చుక్కల భూముల' సంక్లిష్ట సమస్యను పరిష్కరించడంలో చంద్రబాబు గతంలో పూర్తిగా విఫలమయ్యారని.. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానికి శాశ్వత పరిష్కారం చూపి, అడ్డంకులు లేని భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించిందని తెలిపారు. తాము తీసుకొచ్చిన ఈ భూ సంస్కరణల విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది రైతులకు లబ్ధి చేకూరిందని కాకాణి పేర్కొన్నారు. అయితే ఈ క్రెడిట్ అంతా జగన్‌కు ఎక్కడ దక్కుతుందోనన్న అసూయతో కూటమి ప్రభుత్వం రీ-వెరిఫికేషన్ పేరుతో ఏకంగా 27 నెలల పాటు కాలయాపన చేశారని మండిపడ్డారు. పేదల సంక్షేమం కోసం గత ప్రభుత్వం చేసిన పనులను తమ సొంత కార్యక్రమాలుగా ప్రచారం చేసుకోవడం మాని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై కూటమి నాయకులు దృష్టి పెట్టాలని అన్నారు.

# శ్రీరాముడికి పవన్ ప్రత్యేక పూజలు

. ఈ సందర్భంగా ఆలయంలో ఎంతో విశిష్టమైనదిగా భావించే 'దీపారాధన' సేవలో పవన్ పాల్గొన్నారు. ఒక్కరోజు దీపారాధన సేవకు విరాళం అందించారు. ఆలయ ప్రధాన ద్వారం ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ మందిరంలోని ప్రధాన దీపాలను వెలిగించారు. ఆలయ సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీరామస్వామి వారి సన్నిధిలో నిర్వహించే ప్రత్యేక ఆధ్యాత్మిక ఆచారాలైన 'మీనుట్టు' (చేపలకు ఆహారం అందించే సేవ), అలాగే 'వేది వజిపాడు' (బాణాసంచా కాల్చే సేవ) కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. శంఖుచక్రాలు, ధనుస్సు, రత్న హారాలతో ప్రకాశిస్తున్న శ్రీరామచంద్రుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని సంధ్యాకాల అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామస్వామివారితో పాటు ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీకృష్ణుడికి, అయ్యప్పస్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం మాలవిరాట్టుకి కుడివైపున ఉన్న శ్రీ దక్షిణామూర్తికి, నైరుతి మూలన ఉన్న వినాయకుడికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు, వేదాశీర్వచనాలు స్వీకరించారు. అంతకు ముందు పవన్ కు ఆలయ బోర్డు చైర్మన్, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మరోవైపు, ఆలయం సమీపంలోనే పవన్ ఆయుర్వేద చికిత్స చేయించుకుంటున్నారు.

# బీసీల ఆత్మగౌరవం పెంచేలా చంద్రబాబు పాలన



విజయవాడ: బీసీల ఆత్మగౌరవం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు పాలిస్తున్నారని, ప్రజల్లోని కూటమి నాయకులు, కార్యకర్తలు గర్వంతో తలెత్తుకుని వెళుతున్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో తమదే విజయమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ధీమా వ్యక్తంచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని స్పష్టంచేశారు. జగన్ లో మరో ఓటమి భయం కనిపిస్తోందన్నారు. కోర్టుల్లో నిలబడేలా బీసీ రక్షణ చట్టాన్ని రూపొందిస్తున్నామన్నారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో వివిధ బీసీ కార్పొరేషన్ చైర్మన్లతో శనివారం బీసీ రక్షణ చట్టంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీలంటేనే టీడీపీ అని స్పష్టంచేశారు. బీసీల ఆత్మగౌరవం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు పాలిస్తున్నారన్నారు. గత ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్రలో బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోర్టుల్లో బలంగా నిలబడేలా ఈ చట్టానికి తుదిమెరుగులు దిద్దుతున్నామన్నారు. దీనిలో భాగంగా మంత్రివర్గ ఉప సంఘంతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశాలు నిర్వహించామన్నారు. బీసీలను కులం, వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. జిల్లాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తామని, రెండు నెలల్లో కేసుల దర్యాప్తు పూర్తి చేసేలా నిబంధనలు రూపొందించామని తెలిపారు. బీసీ రక్షణ చట్టాన్ని కోర్టుల్లో నిలబడేలా రూపొందిస్తున్నామన్నారు. ఇప్పుడు 156 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేషన్ల చైర్మన్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు.

### బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం...

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని మంత్రి సవిత స్పష్టం చేశారు. 19987 అన్న ఎన్టీఆర్ తొలిసారిగా బీసీలకు రిజర్వేషన్లకు అమలు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు 34 శాతానికి రిజర్వేషన్లు పెంచారన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ...బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి కుదించారన్నారు. గొడ్డలి పార్టీ చర్యతో బీసీలకు రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. మరోసారి 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి సవిత తెలిపారు.

### ధైర్యంగా ప్రజల్లోకి వెళుతున్నాం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 26 నెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల్లో అత్యధికంగా బీసీలే లబ్ధిపొందుతున్నారన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబునాయుడు చేపడుతున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రజల్లోకి ధైర్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు వెళ్లేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కొనియాడారు.

త్వరలో ఆదరణ 3.0ను అమలు చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

# వినాయక మండపాలకు అనుమతులు

## తప్పనిసరి : సీఐ కిరణ్ కుమార్ రెడ్డి..



పాణ్యం సెప్టెంబర్ 12 పల్లె వెలుగు : పాణ్యం సర్కిల్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందస్తుగా సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని సీఐ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మండపాల ఏర్పాటు, విద్యుత్ సదుపాయాలు, శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ నియంత్రణ విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేయడం, నిబంధనలు ఉల్లంఘించడం చేస్తే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# పేద ప్రజలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.

**అమ్మ ఒడి. పింఛన్లలో మోసపూరితంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.**
**ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసిన సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కె ప్రసాద్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్రవ్యాప్తంగా ఒక కుటుంబ హౌసింగ్ మ్యాప్ లో మరో కుటుంబ సభ్యులు యాడ్ కావడం వలన వారికి కరెంటు బిల్లులు పర్సెంటేజ్ ప్రకారం సంవత్సరానికి 300 యూనిట్లు దాటడం వలన పేద ప్రజలు ఎటువంటి ప్రభుత్వ పథకాలు రాకపోవడం వలన అనేక బాధలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు హౌసింగ్ మ్యాప్ లో యాడ్ అయిన రెండు మూడు కుటుంబాలను వేరు చేసే విధంగా ఆప్షన్ విడుదల చేసి న తరువాత అమ్మ ఒడి. పింఛన్లు విడుదల చేసి ఉంటే పేద ప్రజల మన్నలను పొందేవారు , రాష్ట్ర ప్రభుత్వం తమ ఖజానా ఖాళీ కాకుండా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశామని చెప్పుకోవడానికి ఈ రకంగా మోసం చేస్తున్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారు వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారు. నంద్యాల పట్టణం లో ఇటువంటి బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలసి పోతున్నారు. మున్సిపల్ అధికారులు మీరు చెప్పేటివి వాస్తవమే కానీ వాటిని తొలగించే దానికి ఆప్షన్ ప్రభుత్వం విడుదల చేయలేదు మేము ఏమి చేయాలని చేతులు ఎత్తేస్తున్నారు .

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కల్లా హౌసింగ్ మ్యాపులో యాడ్ అయిన రెండు మూడు కుటుంబాల వారిని తొలగించి ఒకే కుటుంబంలో వారి కుటుంబ సభ్యులు ఉండే విధంగా హౌసింగ్ మ్యాపును విడుదల చేయని పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో అటువంటి బాధితులను కలుపుకొని ఉద్యమానికి శ్రీకారం సుడుతామని హెచ్చరించారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేశ విగ్రహాలనే వినియోగించాలి.

**-13న ఉచితంగా 3 వేల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ.**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ( ఏ పి పి సి బి), జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం (13-09-2026) ఉచితంగా 3,000 మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ భవనం సమీపంలోని రెవెన్యూ క్లినిక్ వద్ద ఆదివారం ఉదయం 9.00 గంటల నుంచి 10.30 గంటల వరకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి చేతుల మీదుగా ఉచిత మట్టి గణేశ విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించకుండా, పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించని సహజ మట్టితో తయారు చేసిన గణేశ విగ్రహాలను ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగం ద్వారా జలవనరులు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. “మట్టి వినాయకుడు – పర్యావరణానికి మేలు” అనే సందేశంతో పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు, భక్తులతో పాటు జిల్లా అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా పంపిణీ చేసే మట్టి గణేశ విగ్రహాలను స్వీకరించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

# ఆళ్లగడ్డలో తొలి జర్నలిస్టు డాక్టర్ కె.ఆర్ వెంకటాద్రి రావు శతజయంతి వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 12 పల్లె వెలుగు ఆళ్లగడ్డ తాలూకా చాగలమర్రి మండలంలోని నేలంపాడు గ్రామంలో 12-9-1926లో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య గ్రామంలో పూర్తిచేసి హైస్కూల్ విద్య అనంతరం ఆయుర్వేదంలో డాక్టర్ కోర్స్ పూర్తి చేశారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలో మొదట డాక్టర్ గా వెంకటాద్రి రావు ప్రాక్టీస్ ప్రారంభించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ వచ్చారు. ఆయనకు సామాజిక సేవ అంటే చాలా ఇష్టం. అందుచేత ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో మొదటిసారి ఆళ్లగడ్డ శాసనసభ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూశారు. అయినా కూడా ధైర్యంతో సామాజిక కార్యకర్తగా ముందుకు వారు అడుగు వేశారు. ఆళ్లగడ్డ పట్టణ శివారులో చింతకుంట గ్రామ సమీపంలో అనాధ బాలికల శరణాలయం ఏర్పాటు చేసి పేద బాలికలకు విద్యను అందించడానికి డాక్టర్ కె ఆర్ వెంకటాద్రిరావు కృషి చేశారు. అదేవిధంగా ఆళ్లగడ్డ పట్టణంలో శిల్పకళాల అభివృద్ధికి ప్రముఖ శిల్పి దురుగడ్డ బాల వీరాచారి తో కలిసి పత్రికల ద్వారా శిల్పాల గురించి రాసి రాష్ట్రంలో కాకుండా ప్రపంచవ్యాప్తంగా పేరు రావడానికి కృషి చేశారు. అలాగే ఆళ్లగడ్డ పట్టణంలో పాత కందుకూరు రోడ్లో కొత్తగా విశ్వరూప పారిశ్రామిక నగర్ ఏర్పాటుకు కృషి చేశారు ఆళ్లగడ్డ మండలంలోని భాచ్చాపురం మెట్ట వద్ద శ్రీ ధన్వంతరి దేవాలయం, శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం నిర్మాణంతోపాటు చదలదిన్నె మెట్ట వద్ద శిధిలావస్థలో ఉన్న అతి పురాతనమైన శివాలయం నిర్మాణంలో డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు పాలుపంచుకున్నారు. డాక్టర్ వెంకటాద్రి రావు ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ పత్రికల్లో పనిచేసి ఆళ్లగడ్డ ప్రాంతంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. ఆయన పెద్ద కుమారుడు డాక్టర్ కె ఆర్ వి వసంతరాయులు, కోడలు డాక్టర్ కే సీతామాలక్ష్మి గార్లతో బాచ్చాపురం మెట్ట వద్ద ప్రాక్టీస్ పెట్టించాలని దృఢ సంకల్పంతో అక్కడ క్లినిక్ ప్రారంభించారు. ఆళ్లగడ్డ ప్రాంతానికి డాక్టర్ గా పేదలకు ఉచిత సేవలతో పాటు సీనియర్ జర్నలిస్టుగా సామాజిక కార్యకర్తగా డాక్టర్ కె.ఆర్ వెంకటాద్రి రావు చేసిన సేవలు మరువలేనివని ఆళ్లగడ్డ తాలూకా సీనియర్ పాత్రికేయులు కేపీవి సుబ్బారావు, మారం రెడ్డి జనార్దన్ రెడ్డి, యలనాల నాగరాజు, అక్షింతల శ్రీనివాసులు కరణం శ్రీనివాసరావు,మాటీవీ ప్రసాద్, దివంగత ప్రముఖ శిల్పి దురుగడ్డ బాల వీరాచారి కుమారులు దు ం ర ు గ డ్డ రా వ ు కృ ష్ణ వ మా చా ర్యు లు , దురుగడ్డరవీంద్రాచార్యులు డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు సేవలను కొనియాడారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి కి నివాళి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 12: బండి ఆత్మకూరు మండల సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిలభారత సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండో వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పార్టీ కార్యదర్శి రత్నమయ్య అధ్యక్షతన వర్ధంతి సమావేశాన్ని నిర్వహించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి రత్నమయ్య డివిడి రామచంద్రుడు తదితరులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ అధినేత కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి జేఎన్ యూలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షులుగా సిపిఎం పార్టీ అఖిలభారత కార్యదర్శిగా పార్లమెంటు సభ్యుడుగా దేశంలో బడుగు బలహీన వారి కోసం కృషి చేశారని అన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని లౌకిక పార్టీలను కలుపుకొని ఇండియా కూటమి ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనని బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు నరసింహులు, సిఐటియు మండల కార్యదర్శి రాజు, ప్రజాసంఘాల నాయకులు సర్దార్ భాష,కౌలు సంఘం నాయకులు ఓబులేసు నారాయణ, శీను,మాల మహానాడు నాయకులు నర్సింహులు, కేబిపిఎస్ నాయకులు సుబ్బయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యం.

**మహా గణపతి ప్రత్యేక దర్శనం.**

పల్లె వెలుగు వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో శనివారం వరసిద్ధి వినాయక చవితి 40వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.



ప్రతి ఏడాది మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ అవతారాల విశిష్టతను చాటిచెప్పే ‘విశ్వ సంరక్షక మహా గణపతి’ ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గత 13 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా వివిధ రూపాల్లో మహా గణపతిని ఏర్పాటు చేస్తూ భక్తులకు దర్శనమిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. వినాయక చవితి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా గణపతిని దర్శించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి, కశెట్టి చంద్రశేఖర్, గురుచరణ్ దాస్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస కుమార్, సహాయ కార్యదర్శులు నరసింహరావు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో నీరు లేక గ్రామాలలోకి వస్తున్న మూగజీవులు

నంద్యాల( జిల్లా )ఆత్మకూరు (మం) ముష్టపల్లె గ్రామం పరిసర ప్రాంతంలో చుక్కల దుప్పి ప్రత్యక్షం ఎల్ నీ నొ ప్రభావంతో వర్షాలు పడకపోగా అడవిలో మూగజీవాలకు నీరు లేక అడవి పరిసర ప్రాంతా మైన ముస్తపల్లె గ్రామ శివారులో చుక్కల దుప్పి రావడంతో దానిని గమనించిన కుక్కలు వెంబడించగా దుప్పిపరుగెడుతూ నీరు లేని బావిలో పడిపోవడం ముసపల్లె గ్రామానికి సంబంధించిన కొంతమంది రైతులు గమనించి ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం చేరవేగా ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి చుక్కల దుప్పిని క్షేమంగా రక్షించి మరల అడవిలో వదలడం జరిగింది ఫారెస్ట్ అధికారులు స్పందించిన తీరుపై రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# స్థానిక ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలి!

**నూటికి నూరు శాతం విజయమే లక్ష్యం.. క్షేత్రస్థాయిలో సమన్వయంతో ముందుకు.**



ఆదోని (పల్లె వెలుగు): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను ఘన విజయం సాధించేలా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కర్నూలు జిల్లా ఎన్‌డీఏ కూటమి సమన్వయ కమిటీ సమావేశం నిర్ణయించింది. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షతన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి టీడీపీ జోన్--5 కోఆర్డినేటర్, స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి పెళ్ళకూరు శ్రీనివాస రెడ్డి, జనసేన కోఆర్డినేటర్ చిలకం మధుసూదన్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు చింతా సురేష్, రేఖ గౌడ్, అర్షద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బి. రామకృష్ణ పరమహంస, రాష్ట్ర బిల్డింగ్ కమిటీ సభ్యులు విట్టా రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల వ్యూహం, క్షేత్రస్థాయి కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి నూటికి నూరు శాతం విజయం సాధించడమే లక్ష్యంగా సమష్టి కార్యాచరణ రూపొందించాలని నాయకులు స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కూటమి సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, ఎన్నికల్లో పూర్తి స్థాయి విజయాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని నిర్ణయించారు. కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేసుకుని ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి మద్దతు పొందాలని నాయకులు పేర్కొన్నారు.

## నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన ఆరవ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్

# చెస్ టోర్నమెంట్.




**-టోర్నమెంట్ ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ.**

**-బహుమతుల కోసం లయన్స్ క్లబ్ యూత్ బ్యాచ్ పదివేల విరాళం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల చెస్ సంఘం నిర్వహణలో శనివారం స్థానిక టేక్కే ప్రాంతంలో ఉన్న నెరవాటే ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ఆరవ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.

నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాల చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాలలో తరచూ చెస్ టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని, నంద్యాలలో ప్రతి ఏటా రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు నిర్వహించడం నంద్యాలకు గర్వ కారణం అన్నారు.



తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మొబైల్ స్క్రీన్ టైం తగ్గించి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద ఎక్కువ ఆధారపడకుండా, వారి మెదళ్లకు పదును పెడుతూ వారి లోని సృజనాత్మక శక్తులను ప్రోత్సహించాలన్నారు. బాలల మేధాశక్తిని చెస్ క్రీడ పెంపొందింప చేస్తుందని అన్నారు.

నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాల డైరెక్టర్ నెరవాటి ఆనంద్ గుప్తా కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్ మాట్లాడుతూ చదరంగం క్రీడ విద్యార్థులలో ఏకాగ్రతను



ఇనుమడింప చేస్తుందని , చెస్ క్రీడల నిర్వహణకు తమ పాఠశాల ఎప్పుడు సహకారం అందజేస్తుందని అన్నారు.

నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్, లయన్స్ జిల్లా పిఆర్ఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ యువజన బ్యాచ్ తరపున ఈ టోర్నమెంట్ లో బహుమతుల కోసం పదివేల రూపాయలు విరాళం అందజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా చెస్ టోర్నమెంట్ల నిర్వహణకు లయన్స్ క్లబ్ సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

నంద్యాల జిల్లా సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 22 జిల్లాల నుండి 250 మంది చదరంగం క్రీడాకారులు ఈ ఆరవ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో పాల్గొంటున్నారని, 6,8,10,12,14,16 లోపు వయసు ఆరు విభాగాలలో ఓపెన్ మరియు బాలికల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక్కడ విజేతలుగా నిలిచిన వారు జాతీయస్థాయిలో జరిగే చెస్ పోటీలలో రాష్ట్ర జట్టు లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, చీఫ్ ఆర్బిటర్ మల్లికార్జున రావు,నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ నెరవాటి ఆనంద్ గుప్తా, కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు సందీప్, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, జిల్లా పి ఆర్ ఓ సుధాకర్ రెడ్డి, చెస్ నంద్యాల సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి,కోశాధికారి శ్రీనిష్, టోర్నమెంట్ ఆర్బిటర్లు కిరణ్, స్పందన,నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు వాసు,జగన్, కిరణ్ లాల్, చెస్ శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు అరుణ్, మాలిక్ ,నరసింహ, వెంకట్,క్రీడాకారుల తల్లిదండ్రులు,వివిధ జిల్లాల సంఘాల కార్యదర్శులు, పాల్గొన్నారు.

---

## జర్నలిస్టు పట్ల అనుచితంగా ప్రవర్తించిన

# సీఐ జయన్న ను సస్పెండ్ చేయాలి

కర్నూలు, సెప్టెంబర్ 12. పల్లె వెలుగు: వార్త కవరేజ్ కోసం పత్తికొండ అర్బన్ స్టేషన్ కు వెళ్ళిన జర్నలిస్టు నాగరాజు ను దుర్భాషలాడమే కాకుండా మెడపట్టి గెంటేసిన అర్బన్ సీఐ జయన్న ను వెంటనే సస్పెండ్ చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్షులు ఈ.ఎన్.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వెంకట సుబ్బయ్య, కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, భాష్యం మధు సుధన్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, నగర అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ నాగేశ్వర రావు, బీ మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల పరిధిలోని పందికోన లో ప్రేమ విషయమై అమ్మాయి తరుపున బంధువులు అబ్బాయి బంధువులు పై దాడి చేయడం జరిగిందన్నారు. దీంతో అబ్బాయి బంధువులు స్టేషన్ ముందు ధర్నాకు దిగారన్నారు. ఇది తెలుసుకున్న అమ్మాయి బంధువులు కూడా ధర్నాకు దిగారన్నారు. సీఐ ఇరువర్గాలను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టు నాగరాజు స్టేషన్ లోకి




వెళ్ళడం జరిగిందన్నారు. ఇది గమనించిన సీఐ బయటకు వెళ్లాలని దబాయించడం జరిగిందన్నారు. జర్నలిస్టు అని చెబుతున్నా.. రాయలేని భాష లో నానా దుర్భాషలాడుతూ.. మెడపట్టి గెంటేయడం దుర్మార్గమన్నారు. స్టేషన్ ప్రజలదని, అందరూ స్వేచ్ఛగా వెళ్ళి వచ్చే ప్రదేశమని, అలాంటి చోటుకు రావొద్దని గెంటేయడం బాధాకరం అన్నారు. స్టేషన్ ఆయన సొంతమా..? అని ప్రశ్నించారు. సొంతమైతే ఎవరు కూడా అటు వైపు వెళ్లారన్నారు. గతంలో కూడా జర్నలిస్టుల పట్ల ఇదే విధంగా వ్యవహరించడం, తప్పుడు కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఇదే విషయం గతంలో జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. అయినా ఎలాంటి చర్యలు లేవన్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ సీఐ జయన్న వ్యవహారశైలి, స్టేషన్ లో జర్నలిస్టుల, ప్రజల పట్ల ఆయన వ్యవహరిస్తున్న తీరుపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులను కూడాగట్టి ఛలో పత్తికొండ నిర్వహిస్తామని, సస్పెండ్ చేసేంతవరకు పోరాడుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్నేహల్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీ, జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జర్నలిస్టు యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

---

# ఆదునికసాంకేతిక సహకారంతో అంతరాష్ట్ర దొంగ అరెస్టు.

- **ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 93 కేసులు నమోదైనట్లు గుర్తింపు ..**
- **ముద్దాయి వద్ద నుండి ఐ ఫోన్స్ 11, టామీ హిల్ ఫిగర్ వాచ్, ఏపీ 04 ఏ ఎన్ 0518 టీవీఎస్ పెప్ట్ స్కూటీ స్వాధీనం..**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల ××× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం కేసులో అంతరాష్ట్ర నిందితుడు తిమ్మసముద్రం శివ ఏ శివ ఏ నందు ఏ వంశీ, 38 సంవత్సరాలు, వెస్ట్ కోడిపల్లి, కళ్యాణదుర్గం మండలం, అనంతపురం జిల్లా అను అతనిని పోలీసులు సి ఆర్ నంబర్ 66/2026 యు/ఎస్ ఇ సి 331(4) 305(ఏ) బి.ఎన్.ఎస్ నంద్యాల 3 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.

**కేసులో ముఖ్యాంశాలు**

20.08.2026న మహానంది కాలనీ రైల్వే క్వార్టర్స్‌లో తాళం వేసి ఉన్న ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేశారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చెయ్యడం జరిగింది.

అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ పర్యవేక్షణలో, నంద్యాల ××× టౌన్ సీఐ ఏ. వేణుగోపాల్ ఆధ్వర్యంలో పి సి ఎస్ 683 వి. శేఖర్ పిసి-3192 మద్దిలేటి ల ప్రత్యేక బృందం ఏర్పాటు చెయ్యడం జరిగింది.

కేసు దర్యాప్తులో చేయుచుండగా ముద్దాయి దొంగతనం చేసిన తర్వాత గుంటూరు వెళ్లి, వదిలి






వెళ్ళిన స్కూటీని తీసుకెళ్లేందుకు నంద్యాలకు 11.09.2026 వ తేదీన తిరిగి రాగా రాత్రి 21.00 గంటలప్పుడు పార్కింగ్ ప్లేస్, రైల్వే స్టేషన్ దగ్గర వద్ద ముద్దాయిని పోలీసులు ఆదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలీసులు పట్టుకున్నారు.

ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజ్, నెరవాడ గ్రామం వద్ద ఏపీ 04 ఏ ఎన్ 0518, టీవీఎస్ పెప్ట్ స్కూటీ స్వాదీనము చేసుకోవడం జరిగింది. దీని విలువ 35,000/- రూపాయలు ఉంటుందని అంచనా.

**స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు**

ఐఫోన్ 11, టామీ హిల్ ఫిగర్ వాచ్, ఏపీ 04 ఏ ఎన్ 0518 టీవీఎస్ పెప్ట్ స్కూటీ దొంగతనం. వాటి విలువ సుమారు 67,000/- రూపాయలు

నిందితుడిపై ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 93 కేసులు ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. నంద్యాల, కర్నూలు, ఎమ్మిగనూరు, అరుండల్‌పేటతో పాటు హైదరాబాద్, రాచకొండ, నల్గొండ, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో కేసులు ఉన్నట్లు గుర్తించారు.

ఆదునికసాంకేతిక సహకారం తో నిందితుడిని సమర్థవంతంగా అరెస్టు చేసి, దొంగిలించబడిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్న నంద్యాల ××× టౌన్ పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ మరియు ఏ ఎస్ పి, అభినందించారు.

---

# 6 వేల వెలగపండ్లతో గణపతి.

**సంజీవనగర్ కోదండరామాలయంలో ప్రత్యేక అలంకరణ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. సంజీవనగర్‌లోని కోదండరామాలయంలో వినాయక



చవితి సందర్భంగా వెలగపండ్లతో అలంకరించిన గణపతి స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా శనివారం శ్రీ భగవత్ సేవా సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి మహాస్వరూప అలంకరణకు సుమారు 6 వేల వెలగపండ్లను వినియోగించినట్లు తెలిపారు. మదనపల్లె, పలమనేరు, చింతామణి, హోసూరు తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా వెలగపండ్లను తెప్పించినట్లు పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వెలగపండ్లతో రూపొందించిన గణపతి స్వామివారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకోనుందని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

# అంగన్‌వాడీలకు ఇష్టారాజ్యంగా సెలవులు!

**కేంద్రాలకు తాళాలు.. పౌష్టికాహారం కోసం వచ్చే చిన్నారులు, గర్భిణులకు ఇబ్బందులు.**

ఆదోని (పల్లె వెలుగు): పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు సిబ్బంది ఇష్టారాజ్యంగా సెలవులు పెట్టడంతో మూతపడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందస్తు సమాచారం లేకుండానే కేంద్రాలకు తాళాలు వేస్తుండటంతో పౌష్టికాహారం, బాలామృతం కోసం వచ్చే చిన్నారులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధులకు హాజరుకాకుండా తమకు అనుకూలంగా సెలవులు ప్రకటిస్తూ కేంద్రాలను మూసివేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందాల్సిన పౌష్టికాహారం పొందేందుకు వచ్చే లబ్ధిదారులు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత ఐసీడీఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. కేంద్రాల పనితీరుపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, కేంద్రాలు క్రమం తప్పకుండా తెరుచుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విధులకు గైర్హాజరవుతూ కేంద్రాలను మూసివేసే సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఐసీడీఎస్ ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, చిన్నారులు, గర్భిణులకు అందాల్సిన పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## కర్నూలులో ఘనంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి



టీజీ భరత్ ఆశీస్సులతో నగరంలోని జిల్లా గోరక్షణ మహా సంఘం ఆవరణలో వేముల రమేష్ బాబు దంపతులు ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అదేవిధంగా పాత బస్టాండులో వాసవీ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో శేషఫణి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హాజరై విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. సుమారు 3 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణం కలుషితమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం సులభంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గోరక్షణ మహా సంఘం అధ్యక్షురాలు ఇల్లూరు రాజలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్, గాయత్రి గోసేవ సమితి అధ్యక్షుడు జగదీష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## కోలుకోలేక వ్యక్తి మృతి



మహానంది, పల్లె వెలుగు మహానంది గ్రామానికి చెందిన గోగుల వెంకటేశ్వర్లు (45 ) గతవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కోలుకోలేక శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గతవారం కుటుంబ కలహాల కారణంగా పురుగుల మందు తాగారన్నారు. చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు అన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వాహనాలకు సరైన రికార్డు లేకుంటే కేసు నమోదు చేస్తా

**ఎస్సై శ్రీకాంత్**

దొర్నిపాడుసెప్టెంబర్ 12 పల్లె వెలుగు న్యూస్ వాహనదారులకు సంబంధించిన



వాహనాలకు సరైన రికార్డులు లైసెన్సు లులేకుంటే కేసులు నమోదు చేస్తామని దొర్నిపాడు ఎస్సై,శ్రీకాంత్ అన్నారు, వాహనాల తనకిలో భాగంగా శనివారం దొర్నిపాడు తాసిల్దార్ కార్యాలయంసమీపంలోవాహనాలతనిఖీనితనసిబ్బందితోచేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల తనిఖీలో భాగంగా రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అక్రమ మద్యం, ఆయుధాలు, డబ్బు ,వంటివి వాహనాలలో తరలించిన అలాంటి వాహనదారులపై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని ఆయనఅన్నారు, వాహనానికి సంబంధించినరికార్డులుతప్పనిసరిగ లైసెన్సులు అదేవిధంగా హెల్మెట్ కలిగి ఉండాలని ఆయన వారిని హెచ్చరించారు వివిధ రకాల వాహనాలను తనిఖీ చేసి రికార్డులేనివాటినిగుర్తించిజరిమానాలు వేసినట్లు ఆయన తెలిపారు, వాహనాల తనిఖీ లో పోలీస్ సిబ్బంది సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

## పుట్టుపల్లెలో పశువుల కొట్టం దగ్ధం



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బుక్కాపురం మజారా గ్రామమైన పుట్టుపల్లెలో పశువుల కొట్టం దగ్ధమైంది. శనివారం తెల్లవారుజామున పిక్కిలి చిన్న సుబ్బరాయుడుకు చెందిన కొట్టంలో దోమల నివారణ కోసం వేసుకున్న చిన్న మంట చెలరేగి పశువుల కొట్టం అంటుకుంది. వెంటనే పశువులను తప్పించారు. దీంతో అతని నివాసం,కొట్టం అందులోని కోళ్లు, ఇతర వస్తువులు కాలిపోయాయని స్థానికులు తెలిపారు. సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లిందని యజమాని వాపోయాడు.

## సెలవుల్లో క్లాసులా..? నిబంధనలు ఉల్లంఘిస్తే ఊరుకోం!

**ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ.**

ఆదోని పల్లె వెలుగు: ప్రభుత్వ సెలవు దినాల్లో







విద్యార్థులను పాఠశాలలకు రప్పించి తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సంజయ్, శశిధర్, పట్టణ ఉపాధ్యక్షులు రయాన్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఆదోని పట్టణంలోని సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న తరగతులను నిలిపివేయించి, తరగతులకు హాజరైన విద్యార్థులను ఇళ్లకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా విద్యార్థులను విద్యాసంస్థలకు రప్పించి తరగతులు నిర్వహించడం వల్ల వారిపై అనవసరమైన విద్యాపరమైన, మానసిక ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు తగిన విశ్రాంతి, కుటుంబ సభ్యులతో గడిపే సమయం కూడా అవసరమని పేర్కొన్నారు.

నిబంధనలను ఉల్లంఘిస్తూ సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను అధిక ఒత్తిడికి గురిచేస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి అని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవు దినాల్లో తరగతులు నిర్వహించకుండా విద్యాసంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్, మునీబ్, లతీఫ్, జమీర్, షాహిద్, సబీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల గొంతుక.. ఏచూరి

**-ఉత్తమ పార్లమెంటేరియన్.. బహుభాషా కోవిదుడు సీతారాం ఏచూరి: సీపీఎం నేతలు.**

ఆదోని పల్లె వెలుగు: ప్రజా సమస్యలను చట్టసభల్లో నిరంతరం వినిపిస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేసిన ఉత్తమ పార్లమెంటేరియన్‌గా సీతారాం ఏచూరి గుర్తింపు పొందారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే. వెంకటేశులు, సీనియర్ నాయకులు రామాంజనేయులు అన్నారు. ఆదోని పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న అధ్యక్షతన కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు.

సభలో నాయకులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి గొప్ప మేధావి, సమర్థవంతమైన పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు. అనేక భాషల్లో మాట్లాడగల సామర్థ్యంతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.

సీపీఎం ఒక గొప్ప మేధావిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య,





లౌకిక శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఏచూరి కీలక పాత్ర పోషించారని నాయకులు తెలిపారు. వివిధ రాజకీయ శక్తులను ఒక వేదికపైకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. దేశ రాజకీయాల్లో ఏచూరి వంటి నాయకత్వం అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే. లింగన్న, పట్టణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు పీఎస్ గోపాల్, ముక్కన్న, తిప్పన్న, ఉచ్చిరప్ప, పట్టణ, మండల నాయకులు అజీమ్ ఖాన్, నాగరాజు, కృష్ణమూర్తి, వెంకటేష్, అయ్యప్ప, అయ్యన్న, శాఖా కార్యదర్శులు పరమేష్, నాగరాజు, శ్రీనివాసులు, పార్టీ సభ్యులు రామలింగప్ప, శంకరప్ప, అబ్బాస్, హుసేని తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బస్సుల సాకుతో ఆర్టీసీని ప్రైవేటుకు అప్పగించొద్దు!

**-పినాకిల్ సంస్థకు విద్యుత్ బస్సుల నిర్వహణ ఇవ్వొద్దు.. ప్రభుత్వమే ఆర్టీసీని రక్షించాలి సీఐటీయూ.**

ఆదోని (పల్లె వెలుగు): ఏపీఎస్ఆర్టీసీ విద్యుత్ బస్సుల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఆర్టీసీని ప్రైవేటీకరించకుండా ప్రభుత్వమే నిర్వహించాలని కోరింది. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు 'ఆర్టీసీని రక్షించాలి.. ప్రైవేట్ పరం చేయొద్దు' అనే నినాదంతో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అజీమ్ ఖాన్, సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పీఎస్ గోపాల్, నాయకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద ప్రజా రవాణా సంస్థగా ఏపీఎస్ఆర్టీసీ సుమారు 75 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలు, నగరాల్లో ప్రజలకు సేవలందిస్తోందన్నారు. ఆర్టీసీ ద్వారా మహిళలు,




దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు, విద్యార్థులు, వృద్ధులకు రాయితీలతో కూడిన ప్రయాణ సేవలు అందుతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రజా రవాణా సంస్థను విద్యుత్ బస్సుల పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేయడం సరికాదని అన్నారు. విద్యుత్ బస్సుల నిర్వహణను ప్రైవేట్ సంస్థ అయిన పినాకిల్‌కు అప్పగించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ సంస్థలకు బస్సుల నిర్వహణ అప్పగిస్తే ప్రజలపై భారం పెరగడంతో పాటు ఆర్టీసీ ఆస్తులు, ఉద్యోగుల భద్రత, ప్రజలకు అందుతున్న రాయితీ సేవలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీకి చెందిన స్థలాలు, ఆస్తులను పరిరక్షించాలని, విద్యుత్ బస్సులను కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడపాలని డిమాండ్ చేశారు. ప్రజా రవాణా సంస్థ అయిన ఆర్టీసీని కాపాడేందుకు ప్రజలంతా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకుని ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వ రంగంలోనే బలోపేతం చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వర్షాలు సమృద్ధిగా కురవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ సూచన మేరకు నగరంలోని జిల్లా గోరక్షణ మహా సంఘం ఆవరణలో గాయత్రి గో సేవా సమితి ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యాగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మంత్రి టీజీ భరత్ సూచన మేరకు వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. యాగం ఫలించి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గోరక్షణ మహా సంఘం అధ్యక్షురాలు ఇల్లూరు రాజలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్, గాయత్రీ గోసేవ సమితి అధ్యక్షులు జగదీష్ గుప్తా, కార్యనిర్వహణ అధికారి శోభ, టీఎస్ విజయ్ కుమార్, గుండా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య పరిశోధనలకు 'ఎన్టీఆర్ వర్సిటీ' పూర్తి సహకారం

- కర్నూలు మెడికల్ కాలేజీలో 44వ రాష్ట్రస్థాయి ఈఎన్టీ సదస్సు ప్రారంభం
- వైద్యరంగంలో ఏఐ, ఆధునిక సాంకేతికతకు పెద్దపీట: వీసీ డా. పి.చంద్రశేఖర్
- డా. శ్రీనాథ్, డా. సింగరి ప్రభాకర్‌లకు 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' పురస్కారాలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వైద్య విద్యలో పరిశోధనలకు, అధునాతన ఆవిష్కరణలకు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పూర్తిస్థాయి తోడ్పాటు అందిస్తుందని ఆ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. కర్నూలు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న '44వ ఈఎన్టీ రాష్ట్రస్థాయి సదస్సు'ను శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వీసీ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వైద్య సదస్సులు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా వైద్య పరిజ్ఞానం, ఆధునిక సాంకేతికత, పరిశోధనలు, అనుభవాలను పరస్పరం పంచుకునే గొప్ప వేదికలుగా నిలుస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలో వస్తున్న సరికొత్త మెలకువలను వైద్యులకు చేరువ చేయడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేటి వైద్య విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అధునాతన సాంకేతికత వినియోగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశోధనలు చేసే విద్యార్థులకు, నిపుణులకు విశ్వవిద్యాలయం తరపున ఆర్థిక సాయం కూడా అందిస్తామని వెల్లడించారు. అనంతరం సదస్సులో ఏర్పాటు చేసిన వివిధ సైంటిఫిక్ సెషన్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

విశిష్ట సేవా పురస్కారాల ప్రదానం:
ఈఎన్టీ విభాగంలో అందించిన అసమాన సేవలకు గుర్తింపుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనాథ్,







డాక్టర్ సింగరి ప్రభాకర్‌లకు వీసీ చేతుల మీదుగా 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు'లను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

**అధునాతన అంశాలపై ప్రయోగాత్మక శిక్షణ:**
సదస్సు మొదటి రోజు ఐదు ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లను నిర్వహించారు. ఇందులో భాగంగా మ్యానికిన్స్, షీప్ లంగ్, పిగ్ లంగ్‌లపై బ్రాంకోస్కోపీ, షీప్ హెడ్‌పై ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ, కోబ్లేషన్ ట్రైనింగ్, ఫేషియల్ ప్లాస్టిక్స్ (ఖీూజజు-×ు), కుట్లు-కోతలు లేని అంతర్జాతీయ స్థాయి వైద్య విధానాలు, సియాలెండోస్కోపీ వంటి అంశాలపై ప్రతినిధులకు ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. పీజీ వైద్య విద్యార్థులు 76 కేస్ ప్రజెంటేషన్లు, 34 కేస్ సిరీస్ ప్రజెంటేషన్లను సమర్పించారు. ఈ సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి రికార్డు స్థాయిలో 514 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీ చైర్మన్ డా. నందకిషోర్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఢ అడిషనల్ డీఎంఈ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ హరికృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జయప్రకాష్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేంద్ర కుమార్, పెద్ద సంఖ్యలో ఈఎన్టీ వైద్య నిపుణులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి.(సీపీఎం)

గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 12 సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా, దేశంలోని కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా గూడూరు మండలంలోని సిఐటియు



కార్యాలయంలో సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి నారాయణ, సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్ లు
పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి నారాయణ, మాట్లాడుతూ సీతారాం ఏచూరి తన జీవితాన్ని సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక సమానత్వం కోసం అంకితం చేశారని అన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, దేశ రాజకీయాల్లో వామపక్ష ఉద్యమానికి బలమైన నాయకత్వాన్ని అందించారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంటులోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశంలో పెరుగుతున్న మతతత్వం, అసమానతలు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను బలోపేతం చేయడమే సీతారాం ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, సిపిఎం పార్టీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొని సీతారాం ఏచూరికి ఘన నివాళి అర్పించారు,

### పత్తికొండ సీఐ జయన్నను సస్పెండ్ చేయాలి -

# బేతంచెర్లలో జర్నలిస్టుల ధర్నా

### విశాలాంధ్ర విలేఖరిపై దాడిని ఖండించిన ప్రజాసంఘాలు



పల్లెవెలుగు బేతంచెర్ల, సెప్టెంబర్ 12: పత్తికొండ విశాలాంధ్ర విలేఖరి నాగరాజుపై దాడి చేసి అనుచిత వ్యాఖ్యలు చేసిన పత్తికొండ సీఐ జయన్నను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బేతంచెర్ల పాత బస్టాండ్ వద్ద జర్నలిస్టులు, ప్రజాసంఘాలు ధర్నా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకులు దెబ్బె వెంకట రాముడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సీపీఎం సీనియర్ నాయకులు ఎల్లయ్య, సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్, వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షులు పిట్టల జాకీర్ పాల్గొని మాట్లాడారు.
ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యలను సమాజానికి తెలియజేసే విలేకరులకే రక్షణ లేకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. అసభ్య వ్యాఖ్యలు చేసి దాడికి పాల్పడిన సీఐ జయన్నపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఎక్కడో ఒకచోట జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, హక్కులను కాలరాసే, దురుసుగా ప్రవర్తించే అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో విలేకరులు వెంకటేశ్వర గౌడ్, నాగ మధు, బండ రాముడు, మదన భూపాల్ నాయుడు, కత్తి సుబ్బరాయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వై. ఉదయ్, సీపీఐ, సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు, అధిక విలేకరులు పాల్గొన్నారు.

# శిల్పకలను ప్రోత్సహించిన మహానుభావుడు

- డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు
- శిల్పి దురుగడ్డ రవీంద్ర చారి దంపతులు

ఆళ్లగడ్డ ప్రతి నిధి సెప్టెంబర్ 12 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ శారదా శిల్పకళా మందిరం ఆవరణలో శనివారం సాయంత్రం దివంగత సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు శతజయంతి సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. శ్రీ శారద శిల్పకళా మందిరం వ్యవస్థాపకులు దురుగడ్డ రవీంద్ర చారి, సావిత్రమ్మ దంపతుల ఆధ్వర్యంలో డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. సీనియర్ పాత్రికేయులు కేపీవి సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ కె. ఆర్ వెంకటాద్రిరావు ఐదు దశాబ్దాల పాటు పాత్రికేయ వృత్తిలో ఆళ్లగడ్డ ప్రాంతంలో విశిష్ట సేవలు అందించారని, తాను 1980 వ సంవత్సరంలో ఈనాడు దినపత్రిక రిపోర్టర్ గా పనిచేసిన సమయంలో ఆయన ఆంధ్ర పత్రిక, ఆంధ్రప్రభ తదితర దినపత్రికలలో ఆయన అప్పటికే పని చేసేవారని ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆళ్లగడ్డలో ముటా కక్షలు విపరీతంగా ఉన్న రోజుల్లోనే ఆయన ఒక బ్రాహ్మణ కుటుంబంలో ఉండి ఎవరికి భయపడకుండా పాత్రికే వృత్తిని కొనసాగించారని కొనియాడారు.
శిల్ప రత్న కీర్తిశేషులు దురగడ్డ బాల వీరాచారి వారి కుటుంబంతో డాక్టర్ పి ఆర్ వెంకటాద్రి రావుకు ఎంతో అనుబంధం ఉందని ఆరోజు ఆళ్లగడ్డలో శిల్పకళ ను ప్రోత్సహించే విషయంలో ఎన్నో తమ



పత్రికలో ఆర్టికల్స్ రాసి ఎంతో ప్రోత్సాహం అందించారని కొనియాడారు. ఈరోజు దుర్గడ్డ రవీంద్ర చారి కుటుంబ సభ్యులు ఆ అనుబంధాన్ని మర్చిపోకుండా డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు శతజంతి వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శిల్పి దురుగడ్డ రవీంద్రాచారి మాట్లాడుతూ.. తమ తండ్రి దుర్గడ్డ బాలవీరచారి గారికి డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు కు ఎంతో అనుబంధం ఉందన్నారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కేపీవి సుబ్బారావు, డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు కుటుంబ సభ్యులను శిల్పి దురుగడ్డ రవీంద్రాచారి దంపతులు




శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె ఆర్ వెంకటాద్రి రావు కుమారులు మల్లికార్జున రాయల్, వేణుగోపాల్ రాయల్, ఆయన మనవడు ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరేంద్రదేవ్, డాక్టర్ మైత్రేయి, వారి కుటుంబ సభ్యులు, శిల్పులు పాల్గొన్నారు.

# గూడూరు పట్టణంలో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి: సీఐ

గూడూరు,పల్లెవెలుగు సెప్టెంబర్ 12
వినాయక చవితి పండుగను గూడూరు పరిధిలో గణేష్ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన మరియు సురక్షితమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని కోడుమూరు సీఐ తబ్రీజ్ పిలుపునిచ్చారు. పండుగ ముందస్తు భద్రతా మరియు అవగాహన చర్యలలో భాగంగా శనివారం స్థానిక పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో గూడూరు గ్రామ పెద్దలు,వివిధ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి శాంతి కమిటీ (పీస్ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ తబ్రేజ్ మాట్లాడుతూ, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన కీలక మార్గదర్శకాలను ఆయన వివరించారు

ముందస్తు అనుమతి గణేష్ విగ్రహాల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి మండపాల నిఘా ఉంచాలి. ప్రధాన రహదారులపై సిస్టమ్స్‌ను పూర్తిగా నిషేధించడం





ప్రతిష్ఠాపనకు సంబంధించి పోలీసు,విద్యుత్ మరియు మున్సిపల్ శాఖల నుండి ముందస్తు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా రాకపోకలు సాగించే వాహనదారులకు,అత్యవసర సేవల వాహనాలకు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. ధ్వని కాలుష్య నియంత్రణ రాత్రి వేళల్లో అధిక శబ్దాలు చేసే మైకులు,డీజే సౌండ్ జరిగింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పరిమిత సౌండ్‌తో మైకులు వాడుకోవాలి
నిమజ్జన నిబంధనలులినిమజ్జనం రోజున ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు కేటాయించిన మార్గాల్లోనే, నిర్దేశిత సమయానికి ఊరేగింపులను క్రమశిక్షణతో పూర్తి చేయాలి. ఈ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని,పండుగను బాధ్యతాయుతంగా జరుపుకోవాలని సీఐ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గూడూరు ఎస్సై,రాజకులయప్ప గ్రామ పెద్దలు,వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 24 ఏళ్ల అపూర్వ కలయిక.

రుద్రవరం.పల్లె వెలుగు : సిరివెళ్ల మండలంలోని మహాదేవపురం ఉన్నత పాఠశాల



లో2001 2002 పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సమ్మేళనం 24 ఏళ్ల తర్వాత నిర్వహించడంతో పూర్వ విద్యార్థులు మిత్రమా కుశలమా అంటూ పలకరించుకుంటూ పాఠశాల సమయంలోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు కే సుబ్రహ్మణ్యం, రాజులు, విజయరాజు, నరసింహ, శ్రీనివాసులు, రాబర్ట్, ఉపాధ్యాయునిలు, నాగలక్ష్మి , సరోజ ప్రసన్న కుమారి అనే ఉపాధ్యాయ ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 24 ఏళ్ల తర్వాత విద్యాబుద్ధులు చేసిన విద్యార్థులను కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో వడ్డేచిన్నలాలు, కోటయ్య, డి మద్దిలేటి స్వామి, దామోదర్ రెడ్డి, ముర్తుజావలి, పర్వీన్ ,సరస్వతి, విజయలక్ష్మి, గౌరీ, కుళాయమ్మ, రాధిక, నిర్మల దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.





రుద్రవరం. పల్లె వెలుగు : మండల పరిధిలోని డి కొట్టాల గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థాన ధార్మిక కార్యక్రమాలను భక్తులు ఘనంగా ముగించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రుద్రవరం మండలం, డి. కొట్టాల గ్రామంలోని రామాలయం లో గత 5రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ముగిశాయి. ప్రతిరోజు స్థానిక భజన మండలి చే భజనలు, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ స్వామీజీచే శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. సమాజంలో భక్తిచింతన పెరిగినప్పుడే సమాజం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. అర్చకులు సత్యనారాయణశర్మ భక్తులందరితో గోవును సర్వాంగ సుందరంగా అలంకరించి, సామూహిక కుంకుమార్చనలు మరియు గోపూజ కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బ్రహ్మానందరెడ్డి, నరసింహారెడ్డి, చిన్న సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, రాముడు, కృష్ణ, నాగరాజు, మల్లికార్జున్, దస్తగిరిరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ నియోజకవర్గం లో 52 చెరువులకు తెలుగు గంగ నీరు... తెలుగు గంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ.

రుద్రవరం. పల్లె వెలుగు : ఆళ్లగడ్డ నియోజకవర్గం లో 68 చెరువులు ఉండగా ఇప్పటికే



52 చెరువులకు త్రాగునీటి అవసరాల కోసం తెలుగంగ నీటిని నింపడం జరిగిందని ఆళ్లగడ్డ తెలుగు గంగ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ తెలిపారు. శనివారం ఆయన రుద్రవరం మండలంలోని తెలుగంగ ప్రధాన కాలువ 17, 18 ,19 ,20 ఉప కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 25 ఉప కాలువల వరకు నీరు పారుతుందన్నారు. రెండు రోజుల్లో 29 ఉప కాల్వ వరకు నీరు పారే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 22 ఉపకాలవల పరిధిలో ఉన్న చెరువులకు పూర్తిగా నీరు నింపడం వల్ల ఉపకాల్వ గేటు మూసి వేయడం జరిగిందన్నారు. అలాగే రుద్రవరం మండలంలోని అన్ని చెరువులకు నీరు సమృద్ధిగా నింపడం జరుగుతుందన్నారు. అలాగే రైతులు త్రాగు నీటిని పొదుపుగా వాడుకోవాలి అన్నారు. తెలుగంగ ప్రధాన కాలువ వెంట నీరు వృధా కాకుండా ఎప్పటికప్పుడు సిబ్బందితో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. రైతులు కాలువలకు గండ్లు కొట్టకుండా రాత్రి సమయాలలో తెలుగు గంగ కాల్వ వెంట పోలీసులు, తెలుగు గంగ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేశామన్నారు. ఒక చుక్క నీరు కూడా వృధా కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రుద్రవరం సమీపంలోని 17, 18 ఉపకాల్వలకు రైతుల విన్నపం మేరకు వాటి కింద ఉన్న చెరువులకు నీరు వదలడం జరిగిందన్నారు. రైతులు తెలుగంగ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## మొక్కజొన్న కొనుగోలులో కోట్లాది

# రూపాయల మోసం: దంపతుల అరెస్ట్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రైతుల వద్ద మొక్కజొన్న కొనుగోలు చేసి డబ్బులు




చెల్లించకుండా మోసగించిన దంపతులను ఓర్వకల్లు పోలీసులు అరెస్ట్ చేశారు.

ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, కాల్వ మరియు పరిసర గ్రామాల రైతుల నుంచి పెద్ద ఎత్తున మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి మోసానికి పాల్పడటంతో బాధితుల ఫిర్యాదు మేరకు క్రైమ్ నం. 25/2026, ఖ/ం 316(5) తీ/ఫ 3(5) దీమీా కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ కేసుకు సంబంధించి బేతంచెర్ల గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ బాషా (42), అతని భార్య షేక్ రిజ్వాన భాను (38)లను పోలీసులు శనివారం అరెస్ట్ చేసి, కర్నూలులోని గౌరవనీయ జేఎండీసీ (స్పెషల్ మొబైల్ కోర్టు) ఎదుట హాజరుపరిచారు.

రూ. 2 కోట్ల బకాయిలు.. నిధుల మళ్లింపు:

పోలీసుల విచారణలో నిందితులు పలు కీలక విషయాలను వెల్లడించారు. రైతుల నుంచి సుమారు 88 లారీల మొక్కజొన్నను కొనుగోలు చేసిన మహబూబ్ బాషా, దానిని వ్యాపారస్తులైన యనబోతుల నాగమ్మ, ఆకుల శ్రీనివాసరావులకు సరఫరా చేశాడు. ఈ క్రమంలో నిందితులు తమతో పాటు బంధువుల హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్ ఖాతాల ద్వారా లావాదేవీలు నడిపారు.

రైతులకు ఇప్పటికే సుమారు ?4 కోట్లు చెల్లించినప్పటికీ, ఇంకా ?2 కోట్ల మేర బకాయిలు పెట్టినట్లు తేలింది. వ్యాపారి ఆకుల శ్రీనివాసరావు ఖాతా నుంచి నిందితుల ఖాతాలోకి ?5 కోట్లకు పైగా జమకాగా, ఆ మొత్తాన్ని రైతులకు పూర్తిగా చెల్లించకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు వెల్లడైంది. నిందితుల బ్యాంక్ ఖాతాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఈ మోసంలో ఇంకా ఎవరి పాత్రయినా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

# ఈనెల 16న కర్నూలులో జాబ్ మేళా.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 16వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ రంగాల్లో మొత్తం 1,053 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. విద్యార్హతకు అనుగుణంగా వివిధ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్న నేపథ్యంలో కర్నూలు నగరంతో పాటు జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ కోరారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్‌కు భరోసా కల్పించడంతో పాటు, వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరూ జాబ్ మేళాకు హాజరై తమ అర్హతకు తగిన ఉద్యోగాన్ని పొందేందుకు ప్రయత్నించాలని సూచించారు. కర్నూలు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కెరీర్‌కు మంచి బాట వేసుకోవాలని మంత్రి టీజీ భరత్ ఆకాంక్షించారు.

# బుల్లెట్‌పై ఎస్పీ ఆకస్మిక పర్యటన.

-నంద్యాలలో విజిబుల్ పోలీసింగ్‌పై ఆరా. -పోలీసుల పనితీరుపై పరిశీలన.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజలకు పోలీసుల అందుబాటు,విజిబుల్ పోలీసింగ్ అమలును స్వయంగా పరిశీలించేందుకు జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఆకస్మికంగా రంగంలోకి దిగారు.శనివారం బుల్లెట్ వాహనంపై పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి పరిస్థితులను పరిశీలించారు.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఎస్పీ నేరుగా రహదారులపైకి రావడంతో స్థానిక పోలీసు సిబ్బంది అప్రమత్తమయ్యారు.

ఎస్పీ సునీల్ షోరన్‌తో పాటు నంద్యాల ఏఎస్పీ సుస్మిత రామనాథన్ కూడా పర్యటనలో పాల్గొన్నారు.ప్రధాన కూడళ్లు,రద్దీ ప్రాంతాలు,సున్నిత ప్రాంతాల్లో పోలీసుల గస్తీ,బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను వారు పరిశీలించారు.ప్రజలకు పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా నిరంతరం గస్తీ నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు తెలిసింది.






పట్టణంలో నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ కీలకమని ఎస్పీ పేర్కొన్నట్లు సమాచారం.ముఖ్యంగా రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేయడం,అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల కదలికలపై నిఘా పెంచడం,సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించడం వంటి అంశాలపై పోలీసు అధికారులతో ఆయన చర్చించారు.

ప్రజలకు ఏ సమయంలోనైనా పోలీసులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,చిన్న సమస్యను సైతం నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో స్పందించాలని సిబ్బందికి సూచించారు.ప్రధాన రహదారులు,కూడళ్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసుల విధులు ఉండాలని ఆదేశించినట్లు సమాచారం.

ఎస్పీ ఆకస్మిక పర్యటనతో పట్టణ పోలీసు యంత్రాంగంలో కదలిక వచ్చింది.క్షేత్రస్థాయిలో పోలీసులు నిర్వహిస్తున్న విధులు,గస్తీ వ్యవస్థ ఎలా ఉందన్న విషయాన్ని స్వయంగా పరిశీలించడమే లక్ష్యంగా ఎస్పీ పర్యటన సాగినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవనే సంకేతాన్ని ఎస్పీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# గణేష్ విగ్రహాలకు రాక పోకలకు అడ్డుగా ఉన్న ఆర్చ్ తొలగింపు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణం వై.యస్.ఆర్ నగర్ మరియు నందమూరి నగర్ వెళ్లే రహదారి నందు కుందునది బ్రిడ్జి మీద బారి వాహనాలు ప్రవేశింపకుండా ఆర్చ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఆర్చి వల్ల గణేష్ విగ్రహాలను తీసుకెళ్లడానికి రాక పోకలకు ఇబ్బంది జరుగుతుందని నందమూరి నగర్, వై.యస్.ఆర్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారు అధికారులకు తెలియజేయగా స్థానిక మంత్రి ఎన్ఎండి.ఫరూక్, వారి కుమారులు ఎన్ ఎం డి. ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్, ఆర్డిఓ,మున్సిపల్ కమిషనర్ సహకారంతో గణేష్ విగ్రహాలకు రాక పోకలకు అడ్డుగా ఉన్న కుందునది పైన గల ఆర్చి తొలిగించడం జరిగింది . ఈ కార్యక్రమం వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు దగ్గరవుండి పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్న స్థానికులు అధికారులకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# డిజిటల్ బాటలో విద్య ?



(డా. కృష్ణ కుమార్ వేపకొమ్మ ప్రొఫెసర్ ఢ ప్రిన్సిపాల్ .రిటైర్డ్)

సాంకేతికత మన జీవితాల్లో వేగంగా మార్పులు తీసుకొస్తున్నట్లే, విద్యారంగంలోనూ కొత్త అవకాశాలకు దారితీస్తోంది. కృత్రిమ మేధస్సు (ూ×), స్మార్ట్‌ఫోన్లు, ఆన్‌లైన్ తరగతులు, డిజిటల్ పాఠ్యసామగ్రి వంటి సాధనాలు బోధన-- అభ్యసన ప్రక్రియలో కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. అయితే సాంకేతిక పరికరాలను అందించడం మాత్రమే విద్యలో ఆశించిన మార్పును తీసుకురాదు. ప్రతి చిన్నారి మెరుగ్గా నేర్చుకోవడం, అవసరమైన నైపుణ్యాలను పొందడం, అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించడం డిజిటల్ విద్యకు ప్రధాన లక్ష్యాలుగా ఉండాలి. ఈ నేపథ్యంలో యునిసెఫ్ (ఖచీ×జజుఖీ) రూపొందించిన కొత్త డిజిటల్ విద్యా వ్యూహం పిల్లల అభ్యసనను మెరుగుపరచడం, వారికి అవసరమైన నైపుణ్యాలను అందించడం, డిజిటల్ అసమానతలను తగ్గించడం, పాఠశాలలో ఉన్నవారితో పాటు పాఠశాల వెలుపల ఉన్న పిల్లలకూ విద్యా అవకాశాలను కల్పించడంపై దృష్టి సారిస్తోంది.

**ఈ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా గ్రామీణ,వెనుకబడిన ప్రాంతాల్లో, ఉపాధ్యాయుల కొరత, అధిక పనిభారం, తగిన శిక్షణ లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. అందువల్ల ఉపాధ్యాయులకు డిజిటల్ పరికరాలు అందించడంతో పాటు, వాటిని సమర్థవంతంగా ఉపయోగించేలా శిక్షణ, నిరంతర సహకారం, మార్గదర్శకత్వం అందించాలి. సాంకేతికత ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు; వారి బోధనను మరింత సమర్థవంతంగా మార్చే సాధనం. అదే సమయంలో పిల్లలు చిన్న వయస్సులోనే చదవడం, రాయడం, ప్రాథమిక గణితం వంటి పునాది నైపుణ్యాలను బలంగా నేర్చుకునేలా చూడాలి.**

డిజిటల్ విద్యలో మరో ముఖ్యమైన అంశం డిజిటల్ అంతరాన్ని తగ్గించడం. ప్రతి కుటుంబానికీ నాణ్యమైన పరికరాలు, విశ్వసనీయమైన ఇంటర్నెట్ లేదా డిజిటల్ అభ్యసనకు అనుకూలమైన వాతావరణం ఉండకపోవచ్చు. ముఖ్యంగా పేద కుటుంబాల పిల్లలు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, బాలికలు, వికలాంగ పిల్లలు, భాషాపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే పిల్లలు వెనుకబడే అవకాశం ఉంది. అందువల్ల డిజిటల్ విద్య కొందరికే పరిమితం కాకుండా ప్రతి చిన్నారికీ చేరేలా చూడాలి. అయితే డిజిటల్ విద్య అందరికీ సమానంగా అందుబాటులో ఉండేలా చూడటం పెద్ద సవాలు. పేద కుటుంబాల పిల్లలు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, బాలికలు, వైకల్యం ఉన్న పిల్లలు, భాషాపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే వారు వెనుకబడకుండా ప్రత్యేక శ్రద్ధ అవసరం. పాఠశాలకు దూరంగా ఉన్న పిల్లలకు కూడా వారి అవసరాలకు తగిన విద్యా అవకాశాలు కల్పించాలి.

***విద్య భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కూడా మారాలి. డిజిటల్ పరిజ్ఞానం,ూ×పై అవగాహన, సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలు విద్యార్థులకు అవసరం. ూ× ద్వారా విద్యార్థుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా అభ్యసనను అందించవచ్చు. ఉపాధ్యాయులకు కూడా ఇది బోధనలో సహాయపడుతుంది. అయితే సమాచారం ఖచ్చితత్వం, పిల్లల గోప్యత, ఆన్‌లైన్ భద్రత, సాంకేతికతపై అతిగా ఆధారపడటం వంటి సమస్యలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. అందుకే విద్యార్థులకు సాంకేతికతను ఉపయోగించడం మాత్రమే కాకుండా, దాన్ని బాధ్యతగా, జాగ్రత్తగా, వివేకంతో ఉపయోగించడం కూడా నేర్పాలి.***

డిజిటల్ విద్య విజయవంతం కావాలంటే ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. బలమైన ఇంటర్నెట్, ×జు మౌలిక సదుపాయాలు, తగిన ఆర్థిక వనరులు, విద్యార్థుల అభ్యసన ఫలితాలను పర్యవేక్షించే వ్యవస్థలు అవసరం. వివిధ డిజిటల్ ప్లాట్‌ఫారాలు సమన్వయంతో, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనిచేసేలా చూడాలి. ఈ విషయంలో యునిసెఫ్ ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, భాగస్వామ్య సంస్థలకు పరిశోధన ఆధారిత మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, విధానపరమైన సూచనలు అందించగలదు. ముఖ్యంగా డిజిటల్ విద్యను కేవలం సాంకేతికతకు పరిమితం చేయకుండా, పిల్లల అభ్యసన ఫలితాలు, నైపుణ్యాల అభివృద్ధి, సమాన అవకాశాల వైపు మళ్లించడంలో యునిసెఫ్ పాత్ర ప్రాధాన్యమైనది. ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు, సాంకేతిక సంస్థలు కలిసి పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలను సాధించవచ్చు.

డిజిటల్ విద్యకు అసలైన కొలమానం కంప్యూటర్లు, టాబ్లెట్లు లేదా యాప్‌లు ఎన్ని ఉన్నాయనేది కాదు. వాటి ద్వారా పిల్లలు ఎంత బాగా నేర్చుకుంటున్నారు, కొత్త నైపుణ్యాలను ఎంతవరకు అభివృద్ధి చేసుకుంటున్నారు అనేదే ముఖ్యం. సాంకేతికత విద్యను మరింత మెరుగుపరచగలదు. కానీ దాని అసలైన ప్రయోజనం పిల్లల నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచడంలోనే ఉంటుంది. ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు కల్పిస్తూ సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించినప్పుడే డిజిటల్ విద్య సార్థకమవుతుంది. (యునిసెఫ్ డిజిటల్ విద్యా వ్యూహం --- సౌజన్యం)

# నేటితరం యువతకు మార్గదర్శకులు

(13 సెప్టెంబర్ "జాతీయ తాతబామ్మల దినోత్సవం" సందర్భంగా)



(విశ్రాంత ప్రొఫెసర్.డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి)

మన జీవితంలో ప్రముఖ పాత్రను పోషించే నిన్నటితరం నేతలు నేటి మన తాతాబామ్మలు. మన కుటుంబానికి వారే కనిపించని తల్లి వేర్లు.మన కుటుంబ వృక్షానికి శిఖరాగ్రంలో వారు ఉన్నారు. గ్రాండ్‌పేరెంట్స్ లేదా తాత, బామ్మలు గత తరం పౌర సమాజ యంత్ర ఇంధనాలు. నిన్నటి జయాపజయాలకు వారే పునాదులు. ఒక వ్యక్తి తల్లితండ్రుల తల్లిదండ్రులను తాత బామ్మలుగా ముద్దుగా పిలుస్తాం. తండ్రి గారి తండ్రి లేదా తల్లి గారి తండ్రిని తాత అని పిలుస్తాం. అలాగే తండ్రి గారి తల్లి (నానమ్మ) లేదా తల్లి గారి తల్లిని (అమ్మమ్మ) బామ్మ అని అంటున్నాం. వీరినే గ్రాండ్‌పేరెంట్స్ అని ఆంగ్లంలో వ్యవహరిస్తున్నాం. మీ పిల్లలు మీ తల్లితండ్రులకు మనుమలు లేదా మనుమరాళ్లు (గ్రాండ్ చిల్డ్రన్) అవుతారని మనకు తెలుసు. తాత, బామ్మలతో మనుమలు లేదా మనుమరాళ్లతో విడదీయరాని సంబంధం ఏర్పడుతుంది. నేటి డిజిటల్ న్యూక్లియర్ ఫ్యామిలీ కాలంలో తాతాబామ్మలకు దక్కవలసినంతగా ఆదరణ, ప్రేమ, ఓదార్పు అందడం లేదు. తాతాబామ్మలతో మనుమలు, మనుమరాళ్లు అత్యంత చనువుగా, రక్త సంబంధంతో ఏకమై పోతారు.

**జాతీయ తాతాబామ్మల దినోత్సవం:**

గతంలో కుటుంబ పెద్దలుగా భారాన్ని మోసి, బాధ్యతగా వారి ఎదుగుదలకు జీవితాలను దారపోసి వృద్ధాప్యంలో తాతాబామ్మలుగా ఎవరికీ పట్టని, గిట్టని ముసలి వాళ్ల వలె దీనంగా బతుకులను కొనసాగిస్తున్న తాతాబామ్మలకు ప్రేమను పంచడం, వారి బాగోగులు పట్టించుకోకపోవడం, వారి పట్ల తర్వాత తరానికి వారి పాత్రను అవగాహన కల్పించడం, అవసర సమయాల్లో వారికి ఊతకర్రలుగా మఆరడం, వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రతి ఏటా సెప్టెంబర్ తొలి సోమవారం తర్వాత వచ్చే తొలి ఆదివారం రోజున, అనగా 13 సెప్టెంబర్ 2026న "జాతీయ తాతబామ్మల దినోత్సవం (నేషనల్ గ్రాండ్‌పేరెంట్స్ డే)" పాటించడం 1960ల్లో ప్రారంభం అయ్యింది. జాతీయ గ్రాండ్‌పేరెంట్స్ దినోత్సవాన్ని ప్రారంభించిన మరియన్ లుసైల్-మాక్ క్వేడ్ దంపతులకు 14 మంది సంతానం, 43 మంది మనుమలు-మునుమరాళ్లు, 10 ముని మనుమలు-మనుమరాళ్లు, ఒక ముని ముని మనుమడు-మనుమరాలు ఉన్నారు. ఈ దినోత్సవం రోజున మన తాతబామ్మలతో కలిగి గడపడం, పిక్నిక్‌కు వెళ్లడం, గత గుర్తులను నెమరు వేసుకోవడం, దూరంగా ఉన్నట్లు అయితే గిఫ్టులు లేదా కార్డులను పంపించడం, వారి దీవెనలను తీసుకోవడం, వారిని సంతోష పెట్టే కార్యాలు నిర్వహించడం, వారు చెప్పిన కథలను గుర్తు చేసుకోవడం, వారి అనుభవాలతో మన జీవన గమనాలను నిర్దేశించుకోవడం, వారితో ఫోటోలు దిగడం, వారి ఆరోగ్యాలను తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపడం, మనుమలు-మునుమరాళ్లు లేని తాతాబామ్మలతో కొంత కాలం గడపడం లాంటి సత్కార్యాలు చేపట్టవచ్చు.

**తాతాబామ్మవల అనుభవం - నేటి తరం అభివృద్ధికి ఊతం:**

అపార మనుభవం పునాదిగా మన తాతాబామ్మలు మనకు అవసరమైన సమయాల్లో మంచి సూచనలు, జాగ్రత్తలు, మార్గ నిర్దేశాలు చేస్తారు. తమ అపార వివేకం, జయాపజయాల అనుభవంతో కుటుంబానికి సురక్షిత గమనాన్ని చూపగలరు. నిన్నటి "సూపర్ హీరోలు" నేటి మన గ్రాండ్‌పేరెంట్స్. తాతాబామ్మలతో మనుమలు-మునుమరాళ్లకు విడదీయరాని బేషరతు ప్రేమ, అనుబంధం, ఆప్యాయతలు ఉంటాయి. తాతాబామ్మలతో మనుమలు-మనుమరాళ్లు చేసే ఆలింగనాల్లో పవిత్ర ప్రేమ ఇమిడి ఉంటుంది. తాతాబామ్మలు చెప్పే చిట్టిపొట్టి కథలు మనుమలు-మనుమరాళ్లకు రేపటి జీవిత పాఠాలు. వారు చెప్పే నీతి కథలు, ఆసక్తికర అంశాలు రేపటి తరానికి వ్యక్తిత్వ వికాస పాఠాలుగా మారిపోతాయి. తాతాబామ్మలకు మనం ఊత కర్ర కావాలి. మనం కాలు జారినపుడు వారు మనకు ధైర్యాన్ని నూరి పోస్తారు. నేటి మనుమలు-మనుమరాళ్లు వారి వారి తాతాబామ్మలకు అపరిమిత ప్రేమ, ఆదరణ, గౌరవం అందజేయాలని మరువరాదు. తాతాబామ్మలను కలిగి ఉండడం ఓ అదృష్టం. వారు మన కుటుంబానికి అనుభవ పాఠాలు నేర్పుతారు. వారిని సంతోష పెట్టడం మన కనీస కర్తవ్యం. వారిని ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టరాదు. నేటి తండ్రి రేపటి తాత అని, నేటి మనుమలు రేపటి తండ్రి అని మరువరాదు. తాతాబామ్మలు అత్యుత్తమ గుణగణాలు, నైతికత, మానవీయ విలువలను ప్రేమగా, అవలీలగా, ఉచితంగా, ఆసక్తికరంగా నేర్పే మేధావులు అని గుర్తుంచుకోవాలి. నేటి పిల్లల ఎదుగుదలలో తాతాబామ్మల పాత్ర అనిర్వచనీయం.

భారత్‌లో పెళ్లిళ్లు త్వరగా చేయడం వల్ల 50 ఏండ్లకే తాతాబామ్మలుగా మారుతున్నారు. న్యూక్లియర్ కుటుంబాల సంస్కృతి పెరగడంతో తాతాబామ్మలు ఎవరికీ కాని వారు అవుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల్లో సతమతం అవుతున్నారు. నిరాదరణకు గురి అవుతున్నారు. బలవంతంగా అనాధాశ్రమాల్లో చేరుతున్నారు. వారి సంతానం నుంచి దూరం అవుతున్నారు. చివరి రోజుల్లో శోక సముద్రంలో మునిగి ఊపిరాడక శ్వాస వదులుతున్నారు. ఏ విధంగా ప్రవర్తించినా తాతాబామ్మలకు ముదనుమలు-మనుమరాళ్లు చిట్టి పొట్టి యువ రాజులు, యువ రాణులే అని గమనించాలి. తాతాబామ్మలను గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలి. వారి జీవిత చర్మ అంకం సుఖ సంతోషాలతో కొనసాగే విధంగా చూసుకోవాలి.

# కడప రిమ్స్‌లో అత్యాధునిక 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం..

కడప ప్రతినిధి సెప్టెంబర్ 12

పేదలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిన ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి , టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి . కడప నగరంలోని రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో అత్యాధునిక 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రభుత్వ విప్ ఢ కడప శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కడప జిల్లాలోని నిరుపేద ప్రజలకు అత్యవసర సమయాల్లో కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే లక్ష్యంతో ఈ అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి తక్షణ చికిత్స అందించేందుకు అవసరమైన వెంటిలేటర్లు, అత్యాధునిక వైద్య పరికరాలు ఇక్కడ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, రిమ్స్ ఆసుపత్రిని వైద్య రంగంలో ఆదర్శవంతమైన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, వైద్య సిబ్బంది మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి.

-గణేష్ చతుర్థి బందోబస్తు నేపథ్యంలో విగ్రహాల నిమజ్జన రూట్ల పరిశీలన..



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. రానున్న గణేష్ చతుర్థి సందర్భంగా నంద్యాల వన్‌టౌన్, టూటౌన్, నంద్యాల తాలూకా పరిధిలో గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన రూట్లను నేడు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్, నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ తో మరియు సంబంధిత పోలీస్ అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రూట్లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నారు.

పరిశీలనలో కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఎత్తులో విద్యుత్ వైర్లు ఉన్నట్లు గుర్తించారు. విద్యుత్ శాఖ ఏఈ అధికారులతో సమన్వయం చేసుకుని, అవసరమైన ప్రాంతాల్లో ముందస్తుగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం, వైర్లను వీలైనంత పైకి ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, విద్యుత్ శాఖతో పాటు సంబంధిత అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుని పోలీసులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనుమతి పొందిన రూట్‌లో, అనుమతించిన సమయంలో మాత్రమే గణేష్ విగ్రహాల ఊరేగింపులు నిర్వహించాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం, మద్యం సేవించి గొడవలకు పాల్పడటం, అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించడం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా ఇతర మతాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, అందరి సహకారంతో ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని నంద్యాల జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ , ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా , ఈశ్వరయ్య , సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



# శిథిలమైన బావిని శుభ్రపరిచి పునరుద్ధరించిన : రూరల్ సీఐ రమేష్

పూడిక, చెత్త తొలగింపు.. నీటి సదుపాయం కల్పనలి



డోన్ : సెప్టెంబర్ 12 డోన్ మండలం చనుగొండ్ల గ్రామంలోని శివాలయం ముందు శిథిలావస్థకు చేరుకున్న పాత బావిని డోన్ సీఐ రాకేష్ ప్రత్యేక చొరవతో శుభ్రపరిచి పునరుద్ధరించారు. ఎన్నో రోజులుగా చెత్త, మట్టి, పూడికతో నిండిపోయి నిరుపయోగంగా ఉన్న బావిని పూర్తిగా శుభ్రం చేయించారు.బావిలో పేరుకుపోయిన పూడిక, మట్టి, చెత్తాచెదారం తొలగించి, బావి పరిసరాలను కూడా శుభ్రపరిచారు. అనంతరం బావికి అవసరమైన మరమ్మతులు చేపట్టి రూపురేఖలను మార్చారు. అంతేకాకుండా బావిలో నీరు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవడంతో గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్పై మమత, పోలీసు సిబ్బంది, రవి, చనుగొండ్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.శిథిలమైన బావిని గుర్తించి శుభ్రపరిచి, పునరుద్ధరించి, నీటి సదుపాయం కల్పించిన సీఐ రకేష్‌కు చనుగొండ్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సీఐ రకేష్‌కు తాము రుణపడి ఉంటామని గ్రామస్థులు పేర్కొన్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com